# కుదుటపడ్డ కాంగ్రెస్ అభ్యర్థులు!

జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులందరూ కుదుటపడ్డారు. టిక్కెట్ల పంపకం సమయంలో చెలరేగిన గందరగోళం నుంచి బయటపడ్డారు. అసమ్మతులను సమ్మతులుగా మార్చుకొని మనోధైర్యంతో ప్రచారం చేసుకొంటున్నారు. దాదాపుగా అన్ని నియోజకవర్గాలలో ఇదే సానుకూలత కన్పిస్తున్నదిప్పుడు.

కాంగ్రెస్ అభ్యర్థులకు సంబంధించి అన్నిటికంటే ఎక్కువ ఆగం జరిగిన నియోజకవర్గం ఆత్మకూరు. జిప ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తిరుగుబాటు బెదరింపుకు దిగడంతో అందరూ వులిక్కి పడ్డారు. ఇక్కడ అభ్యర్థి అయిన ఆనం రామనారాయణరెడ్డికి చలిజ్వరం పట్టుకొన్నది. దీని ప్రభావం చాలా నియోజకవర్గాల మీద వుంటుందన్న భయం కలిగింది. అయితే, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య పెద్ద మనిషి మధ్యస్థంతో గోవర్ధన్‌రెడ్డి సర్దుకొన్నాడు. పులి వలె తిరగబడిన వాడు కాస్తా ఇప్పుడు ఆనం రామనారాయణరెడ్డి వెనుక పిల్లి వలె తిరుగుతున్నాడు.

## సుబ్రహ్మణ్యం సర్దుబాటు

సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం కోపం చల్లారడం పెద్ద విశేషం. ముఖ్యమంత్రికి తనకంటే నమ్మినబంటు ఎవరూ లేరన్న ధీమాతో అందరినీ దూరం చేసుకొన్న సుబ్రహ్మణ్యానికి, అదే ముఖ్యమంత్రి కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఏకంగా టిక్కెట్ పీకి పారేశాడు. సుబ్రహ్మణ్యం మనస్తత్వం తెలిసిన వారంతా అక్కడ రగడ తప్పదనే అనుకొన్నారు. కానీ ముఖ్యమంత్రి ఆయన చెవిలో ఏమి వూదాడో తెలియదు కానీ, రాముడు బుద్ధిమంతుడన్నంత ఒద్దికగా వాకాటి నారాయణరెడ్డి సహచర్యానికి తనకు తానుగా వచ్చేశాడు. దానితో ఆ నియోజకవర్గంలో చీడపీడలు తొలగిపోయాయి.




## పార్వతమ్మ కన్నీరు

కావలిలో మాగుంట పార్వతమ్మ మాత్రం ఇప్పటికీ తనకు టిక్కెట్ రాలేదన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అట్లని ఆమె అసమ్మతి కార్యకలాపాలకు పాల్పడడంలేదు. కానీ ప్రచారంలో ప్రతి రోజు ఏదో ఒక చోట కంట నీరు పెట్టుకొని అలజడి సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ వాదులకు పెద్ద సంకటంగా వుంది ఈ పరిస్థితి. ఒకప్రక్క కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేయమని కోరుతూనే, మరొకప్రక్క తనకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని కన్నీరు పెట్టుకోవడాన్ని ప్రజలు ఎట్లా అర్థం చేసుకొంటారో అన్నది భయం.

## అలుకపాన్పు దిగినా ఆవేశం తగ్గలేదు

నెల్లూరు నగరంలో మాత్రం ఇంకా దుమ్ము పూర్తిగా అణగలేదు. నగర నియోజకవర్గానికి డాక్టర్ అనిల్ కుమార్ అనే అనామక యువకుడిని అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన చాట్ల నరసింహారావు, సందానిబాషా, వెంకటజ్యోతి, జరీనా సుల్తానా, సంక్రాంతి కళ్యాణ్ తదితర సీనియర్ కార్పొరేటర్లంతా ఆ బాధను మరిచిపోలేక పోతున్నారు. వారి మనసులలో నుంచి ఆ దిగులు, గుబులు తొలగలేదు. ఆనం సోదరుల ఒత్తిడితో పైకి గుంభనంగా కనిపిస్తూ అనిల్ ప్రచారంలో పాల్గొంటున్నారే తప్ప లోలోపల మాత్రం ఇక్కడ కాంగ్రెస్ గెలవకూడదన్న పంతం కనిపిస్తున్నది వారిలో. పోలింగ్ వరకు ఈ అలుకలు ఇట్లానే కొనసాగితే కాంగ్రెస్ ఇరకాటంలో పడినట్లే లెక్క

## అయ్యో పాపం అనిల్‌కుమార్

మరొకప్రక్క ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి కూడా రాజీ ధోరణిలో లేరు. అలుకపాన్పు ఎక్కిన వారిని సర్దుబాటు చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించడమే కాదు, మరొకప్రక్క నగరంలో ప్రబలమైన కాంగ్రెస్‌శక్తిగా ఎదిగిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కావాలనే దూరం పెడుతున్నారు. అభ్యర్థి అనిల్‌కుమార్‌కు శ్రీధరరెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయి. అది వివేకాకు ఇష్టం వున్నట్లు లేదు. శ్రీధరరెడ్డి నీ ప్రచారానికి వచ్చినట్లు తెలిస్తే తాట తీస్తా అని హెచ్చరించాడట అనిల్‌కుమార్‌ను. పాపమా పిల్లవాడు బిక్కచచ్చిపోయి వున్నాడు. ఆ పిల్లవాడిని చూస్తే అయ్యో పాపం అన్పిస్తున్నది.

## కోటంరెడ్డి కాళ్లకు బంధాలు

కోటంరెడ్డి శ్రీధరరెడ్డి నిన్న మొన్నటి వరకు వివేకాకు సర్వసైన్యాధ్యక్షుడిగా పని చేసిన మాట నిజం. అయితే, నెల్లూరు నగరంకు టిక్కెట్ అడగడంతో ఎమ్మెల్యేకి కోపం వచ్చింది. నాతో నువ్వు సమానమా అన్న అహంకారం అందుకు కారణం. దానికి తోడు జిప ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తిరుగుబాటు వెనుక శ్రీధరరెడ్డి ప్రచ్ఛన్న హస్తం వుందన్న అనుమానంతో

తరువాయి 18వ పేజీలో

## మూడు పార్టీల అభ్యర్థుల జాబితా


| నియోజకవర్గం | అభ్యర్థిపేరు | పార్టీ | కులం |
|---|---|---|---|
| ఉదయగిరి | మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | కంభం విజయరామిరెడ్డి | టిడిపి | రెడ్డి |
| | సుంకర అంజనాద్రి | పిఆర్‌పి | బలిజ |
| కావలి | కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | బీదా మస్తాన్‌రావు | టిడిపి | యాదవ్ |
| | రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి | పిఆర్‌పి | రెడ్డి |
| ఆత్మకూరు | ఆనం రామనారాయణరెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | కొమ్మి లక్ష్మయ్య నాయుడు | టిడిపి | కమ్మ |
| | షేక్ ఖాజావలి | పిఆర్‌పి | మైనార్టీ |
| కోవూరు | పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి | టిడిపి | రెడ్డి |
| | తుపాకుల మునెమ్మ | పిఆర్‌పి | గిరిజన |
| నెల్లూరు సిటీ | డాక్టర్ అనిల్‌కుమార్ | కాంగ్రెస్ | యాదవ్ |
| | తాళ్లపాక రమేష్‌రెడ్డి | టిడిపి | రెడ్డి |
| | మంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి | పిఆర్‌పి | రెడ్డి |
| నెల్లూరు రూరల్ | ఆనం వివేకానందరెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | టిపి భానురాజు | సిపిఎం | దళిత |
| | ఆనం వెంకటరమణారెడ్డి | పిఆర్‌పి | రెడ్డి |
| సర్వేపల్లి | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి | టిడిపి | రెడ్డి |
| | సి.వి.శేషారెడ్డి | పిఆర్‌పి | రెడ్డి |
| గూడూరు | పనబాక కృష్ణయ్య | కాంగ్రెస్ | దళిత |
| | బల్లి దుర్గాప్రసాద్ | టిడిపి | దళిత |
| | ఎం.రవీంద్ర | పిఆర్‌పి | దళిత |
| సూళ్లూరుపేట | విన్నమాల సరస్వతి | కాంగ్రెస్ | దళిత |
| | పరసారత్నం | టిడిపి | దళిత |
| | ఈశ్వరమ్మ | పిఆర్‌పి | దళిత |
| వెంకటగిరి | నేదురుమల్లి రాజ్యలక్ష్మి | కాంగ్రెస్ | రెడ్డి |
| | కురుగొండ్ల రామకృష్ణ | టిడిపి | కమ్మ |
| | వంకి పెంచలయ్య | పిఆర్‌పి | యాదవ్ |
| నెల్లూరు లోక్‌సభ | మేకపాటి రాజమోహన్‌రెడ్డి | కాంగ్రెస్ | రెడ్డి |
| | వంటేరు వేణుగోపాలరెడ్డి | టిడిపి | రెడ్డి |
| | రామచంద్రయ్య గౌడ్ | పిఆర్‌పి | గౌడ్ |

**కాంగ్రెస్:** ఇద్దరు దళితులు, ఎనిమిదిమంది రెడ్లు, ఒక యాదవ్

**టిడిపి:** ఇద్దరు దళితులు, ఆరుగురు రెడ్లు, ఇద్దరు కమ్మ, ఒక యాదవ్

**పిఆర్‌పి:** ఇద్దరు దళితులు, నలుగురు రెడ్లు, ఒక యాదవ్, ఒక బలిజ, ఒక మైనార్టీ, ఒక గిరిజన, ఒక గౌడ్



# దైవబలం లేకే టిక్కెట్టురాలేదు!

**మాగుంట పార్వతమ్మ ఆవేదన**

నియోజకవర్గం ప్రజలలో నా పట్ల అభిమానం వుంది, గెలిచే సత్తా వుంది; ప్రజాదరణ వుంది. ఇన్నీ వుండీ దైవబలం లేకపోవడం వల్లనే కావలి నియోజకవర్గ టిక్కెట్ దక్కించుకోలేక పోయానని మాగుంట పార్వతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కావలి టిక్కెట్ దక్కించుకొన్న కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని నియోజకవర్గ ప్రజలకు పరిచయం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన ఆమె కొందరు



కాంగ్రెస్ ద్వితీయశ్రేణి నాయకులు తనపై చేస్తున్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి, కనిగిరి, ఒంగోలు ఎక్కడి నుంచి పోటీ చేసైనా గెలిచేసత్తా తనకుందని వ్యాఖ్యానించారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు అభివృద్ధికి చోటు అని చెప్పారు. కావలిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నీరున్నా పంటలు ఎండుతున్నాయి

జలాశయాల్లో పుష్కలంగా నీరున్నా పంటలు నిలువునా ఎండిపోతున్నాయని, సాగు నీరందించడంలో కాంగ్రెస్ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆయన పొదలకూరు మండలంలోని బిరదవోలు, శింగంపల్లి తదితర ప్రాంతాలలో తిరిగి ప్రజలను కలుసుకొని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వివిధ సంక్షేమ పథకాలు, నగదు బదలీ పథకం, కలర్ టివిలు తదితర హామీల గురించి వివరించారు. పనిలోపనిగా కాంగ్రెస్ పాలనను తూర్పారబట్టారు. కండలేరు, సోమశిల జలాశయంలో దండిగా నీరున్నా రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, దీనికి కారణం మంత్రులు, ఎమ్మెల్యేలకు రైతుల బాగోగులు పట్టకపోవడమేనని విమర్శించారు. ఈ ప్రాంతంలో 1100 ఎకరాలలో పంట ఎండిపోతున్నా కాంగ్రెస్ పాలకులకు చీమకుట్టినట్లు లేదన్నారు. ఇటువంటి ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదింపి తెలుగుదేశం విజయం సాధించేలా దీవించాలని, ఓటు వేయాలని కోరారు.

# ఆత్మకూరులో ప్రచారహోరు!

**నువ్వా నేనా అంటున్న కొమ్మి X ఆనం**

ఆత్మకూరు నియోజకవర్గం ఈ దఫా శాసనసభ ఎన్నికలలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గత ఎన్నికలలో బలమైన అభ్యర్థులను ఢీకొని స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిచి తన సత్తా చాటుకొన్న కొమ్మి లక్ష్మయ్యనాయుడు తెలుగుదేశం పార్టీ తరపున బరిలో దిగుతుండగా, కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పోటీచేస్తున్నారు. మొదటి నుంచి ఆనం, కొమ్మిల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా పోటీ రసవత్తరంగా జరగనున్నది. ఎదుటి వారిని దెబ్బతీసేందుకు ఎత్తులు, పైఎత్తులు, ప్రతివ్యూహంతో అటు ఆనం వారు, ఇటు కొమ్మి గ్రూపు తలమునకలై వున్నారు. కొమ్మిపై వున్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకొనేందుకు ఆనం రామనారాయణరెడ్డి పావులు కదుపుతుండగా, ఆనం వ్యతిరేకులను తన విజయానికి దోహదపడేలా చేసుకొనేందుకు చాపక్రింద నీరులా లక్ష్మయ్యనాయుడు ప్రయత్నిస్తుండడంతో ఆత్మకూరులో రాజకీయం రసకందాయంలో వుంది. దీనికి తోడు ఈ నియోజకవర్గం వెన్నుపోట్లకు పెట్టింది పేరు. ఆనం సంజీవరెడ్డి, వెంకయ్యనాయుడు తదితర నేతలకే వెన్నుపోట్లు తప్పలేదు. ఈ దఫా ఎన్నికలలో ఏ వర్గం ఏ అభ్యర్థికి సహకరిస్తుందో, ఎవరికి వెన్నుపోటు పొడుస్తుందో అనేది ప్రజల్లో చర్చనీయాంశమయ్యింది.

## కాకాణి ప్రచారం

నిన్న మొన్నటి వరకు ఆనం సోదరుల వెన్నంటి వున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆత్మకూరు సీటు ఆశించి భంగపడిన నాటి నుంచి ఆనం వారికి దూరంగా మసలుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన సర్వేపల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకరరెడ్డి విజయానికి కృషిచేస్తున్నాడు. ఆదాల వెంట పర్యటిస్తూ మచ్చలేని వ్యక్తి, అభివృద్ధికాముకుడైన ప్రభాకరరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. పొదలకూరు మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుగంగ ఎడమ కాలువను అభివృద్ధి చేసి రైతులను ఆదుకున్నారని చెప్పారు. సోమిరెడ్డి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు ప్రభాకరరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.


## అవినీతితో కోట్లకు పడగలు

ఎన్నికలు దగ్గరపడుతుండడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దీంతోపాటు విమర్శలు, ఆరోపణలను తీవ్రతరం చేస్తున్నారు. ఈ కోవలోనే సర్వేపల్లి బరిలో వున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యర్థి, తెలుగుదేశం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై విరుచకపడుతున్నారు. కర్రి ఎరువులు, పనికి ఆహార పథకం, అక్రమార్జనలతో కోట్లకు పడగలెత్తిన సోమిరెడ్డికి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి కన్పించక పోవడం విడ్డూరమన్నారు. ఈ ఐదేళ్లలో 900 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టానని, దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మేనమామ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నుంచి మంచి లక్షణాలు అలవరచుకోకుండా, సోమిరెడ్డి వక్రబుద్ధులు ఎలా వచ్చాయో తెలియడం లేదని వ్యాఖ్యానించారు.

## బిజెపిలో వలసలు

ఎన్నికలవేళ పార్టీ ఫిరాయింపులు, వెన్నుపోట్లు సహజంగా జరిగేవే. నిబద్ధత, క్రమశిక్షణ కల్గిన భారతీయ జనతాపార్టీలో మాత్రం ఇందుకు విరుద్ధంగా వలసలు జోరందుకొన్నాయి. జిల్లాలో అన్నీ నియోజకవర్గాలలో కంటే ఆత్మకూరులో బిజెపికి గట్టి పట్టు వుంది. అనాదిగా సంఘ కార్యకలాపాలు, కార్యకర్తల బలం కల్గిన ఆ పార్టీ నేడు దిక్కుమొక్కులేనిదిగా తయారైంది. నాయకులు పట్టించుకోకపోవడం, వర్గ వైషమ్యాలు, కుమ్ములాటలతో గ్రూపులుగా తయారైన ఆ పార్టీ వలస బాట పట్టింది. ముఖ్యంగా బలమైన పునాదులు వున్న సంగంలోనూ పలువురు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేర

తరువాయి 14వ పేజీలో

స్వర్గీయ శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి

# పుణ్య సంస్మరణ

మాన్యుడు, మరపురాని నేత

**శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి గారు**

కీర్తిశేషులై ఏప్రిల్ 6వ తేదికి
26 సంవత్సరములు నిండుతాయి.
ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరిస్తూ...
వారి పవిత్రాత్మకు భక్త్యంజలి ఘటిస్తున్నాము.

భార్య : సోమిరెడ్డి హైమావతమ్మ

కుమారుడు : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కుమార్తెలు : కట్టంరెడ్డి సంయుక్త
కేతిరెడ్డి ఉష

మనుమలు : సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి
సోమిరెడ్డి అర్జున్

మరియు కుటుంబ సభ్యులు





## నామినేషన్ మహోత్సవానికి వేలాదిగా తరలిరండి...
## జై చిరంజీవ ప్రభంజనం సృష్టించండి!

జ్వలించిన, ఫలించిన సముజ్జ్వల తేజం

నెల్లూరులో ప్రజారాజ్యం పార్టీ తరుపున

**శ్రీ ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి**

**అభ్యర్థిత్వం.**

నిజంగా నెల్లూరంతా నిండు హర్షం వ్యక్తం చేస్తుంది

నెల్లూరుకు మంచి రోజులు వచ్చాయని ఆకాంక్షిస్తుంది.

### నామినేషన్ దాఖలు

4-4-2009 శనివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు వీఆర్‌సి సెంటర్ నుండి ప్రదర్శన ప్రారంభమవుతుంది.

అభిమానులు, ఆత్మీయులందరు పాల్గొన మనవి.

**నెల్లూరు నగర ప్రజారాజ్యం పార్టీ**

**కార్యకర్తలు మరియు అభిమానులు**

SPACE SPONSORED BY : NELLORE DIST. PRAJARAJYAM PARTY


అంధకారం నుంచి వెలుగుకి
ఈ ప్రస్థానం
అహంకారం నుంచి విముక్తికి
ఈ ప్రయాణం
అవినీతి శక్తుల అంతానికి
ఇదే ఆరంభం
నెల్లూరు రూరల్ శాసనసభ నియోజకవర్గం
ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి
శ్రీ ఆనం వెంకటరమణారెడ్డి గారి
నామినేషన్ సమర్పణా ఉత్సవానికి
నెల్లూరు పౌరులందరికీ ఇదే మా ఆహ్వానం.
నామినేషన్ తేది:
04-04-2009
పోలింగ్ తేది:
23-04-2009
నెల్లూరు రూరల్ శాసనసభ ప్రజారాజ్యం పార్టీ
కార్యకర్తలు మరియు అభిమానులు
SPACE SPONSORED BY : G. SREENIVASULU NAIDU



నెల్లూరులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి.

# కాంగ్రెస్‌ను గెలిపించండి!

నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం 28తేది వేర్వేరుచోట్ల జరిగింది. పప్పులవీధిలోని ఎస్‌బిఎస్ కళ్యాణ మండపంలో నెల్లూరు నగర, దర్గామిట్టలోని స్వర్ణవేదికలో రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

**కార్యకర్తలను వినమ్రంగా కోరిన రాజమోహన్‌రెడ్డి**

జరిగింది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, సిటీ అభ్యర్థి అనిల్‌కుమార్, రూరల్ అభ్యర్థి ఆనం వివేకానందరెడ్డిలను కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ సిటీఅధ్యక్షుడు చాట్ల నరసింహారావు పరిచయం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల స్ఫూర్తితో తమను గెలిపించాలని కోరారు. నిజాయితీగా ప్రజాసేవ చేస్తానని కాంగ్రెస్ కార్యకర్తలకు రాజమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సమావేశంలో జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## సెంటిమెంట్లు

సెంటిమెంట్లు అనేవి ఒక్కొక్కరికి ఒక్కోరకంగా వుంటాయి. మరీ ముఖ్యంగా రాజకీయనాయకులకు, సినీతారలకు సెంటిమెంటు పాళ్లు కొంచెం ఎక్కువే. అభ్యర్థిత్వం ప్రకటించిన తర్వాత ఎన్ని

తరువాయి 18వ పేజీలో

# స్వతంత్రపార్కులో సందడి!


ఎన్నికల తేది దగ్గర పడుతుంటే ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగితేలడం, సమీకరణాలు, సమాలోచనలు, సమావేశాలు నిర్వహిస్తూ విజయం సాధించేందుకు ముమ్మరంగా ఎవరి ప్రయత్నాల్లో వారు వున్నారు. అంతే రాజకీయ వేడి, వాడి చర్చలు, అభ్యర్థుల విజయావకాశాలు, బలాబలాలు, గెలుపు ఓటములు, వారి అలవాట్లు, ప్రజలతో మమేకమయ్యే తీరుపై ఎడతెగని చర్చలకు వేదిక నెల్లూరు స్వతంత్ర పార్కు. ఇక్కడ సాయంసమయంలో వివిధ ప్రాంతాల నుంచి యువకులు, నడి వయస్కులు, వృద్ధులు అందరూ చేరి

తరువాయి 18వ పేజీలో

త్వరలో ప్రారంభం
మెగా వెంచర్
శ్రీశైలం అవెన్యూ
NH-5 కి, ముత్తుకూరు రోడ్డుకి, నారాయణ మెడికల్ కాలేజికి కేవలం 1/2 కి.మీ. దగ్గరిలో (నెల్లూరు కార్పొరేషన్ లిమిట్స్‌లో)
SLS CONSTRUCTIONS
వి. నాగేశ్వరరావు
శ్రీ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్
1st ఫ్లోర్, హోటల్ అభిరామ్, ఆచారివీధి, నెల్లూరు.
సెల్: 98490 53994, ఫోన్: 0861 - 6526777.




కాంగ్రెస్ పార్టీని గెలిపించండి! గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడండి!!
అణగారిన వర్గాల అభ్యున్నతికి
అనునిత్యం శ్రమించే నాయకుడు,
కరుడుకట్టిన కాంగ్రెస్ విధేయుడు, మా నాయకుడు
శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారు
అలుపెరుగని మీ క్రమశిక్షణ, మీరు చూపిన మార్గం
త్యాగం, నేటి మా యువతకు ఆదర్శం





నామినేషన్ తేది
శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారి ఆశీస్సులతో గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పనబాక కృష్ణయ్య 4వ తేది నామినేషన్ దాఖలు చేయుచున్నారు. పై కార్యక్రమంలో నేదురుమల్లి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా ప్రార్థన.
పనబాక గెలుపు - గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు
పనబాక కృష్ణయ్య
గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
గౌ॥ డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రివర్యులు.
Space Donated by Dr.I.Anilkumar Reddy, Nellore.



# ప్రజాసేవలో లేరెవ్వరూ రమేష్‌రెడ్డికి సాటి!





**నెల్లూరు పట్టణ దాహార్తిని తీర్చి - సిమెంటురోడ్లకు శ్రీకారంచుట్టిన సింహపురి ముద్దు బిడ్డ**

పదవిలోవున్నా లేకున్నా ప్రజల మనిషి, పేదల పక్షపాతి - 'తాళ్లపాక'

నెల్లూరు నగర నియోజకవర్గ ప్రగతికి సిరిని విజయ హారతులతో స్వాగతిద్దాం.

మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం. నియోజకవర్గ అభివృద్ధికి సాయపడదాం.

## నామినేషన్ కార్యక్రమం

తేది 4-4-2009 ఉదయం 10 గంటలకు నర్తకి సెంటర్‌లో స్వర్గీయ యన్‌టిఆర్ విగ్రహం వద్ద నుంచి ఊరేగింపుగా బయలుదేరి 11-30 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపియం కార్యకర్తలు, యన్‌టిఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు వేలాదిమందిగా పాల్గొని జయప్రదం చేయప్రార్థన.

**నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ అభిమానులు**

పోలింగ్ తేది :
**23-4-2009**



**తాళ్లపాక రమేష్‌రెడ్డి**

మహాకూటమి బలపరచిన నెల్లూరు నగరం
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

Space Donated by: V. Ananda Reddy, Nellore.

# సమర్థతకు చోటివ్వండి! అభివృద్ధికి పట్టం కట్టండి!!



మహాశక్తి భారత్ విధాత శ్రీ **ఎల్.కె.అద్వానీ**
సింహపురి అభివృద్ధి ప్రదాత శ్రీ **యం.వెంకయ్యనాయుడు** గార్ల
ఆశీస్సులతో సామాన్యుల ఆత్మీయ నేస్తం, పేదల మనిషి
**కర్నాటి ఆంజనేయరెడ్డి** గారు
నెల్లూరు రూరల్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా
ముకుళిత హస్తాలతో మన ముందుకు వస్తున్నారు
ప్రజాసేవకు అవకాశం ఇవ్వమని అర్థిస్తున్నారు.

కర్నాటిని ఆశీర్వదిద్దాం! విజయీభవ అని దీవిద్దాం!!
నెల్లూరు రూరల్ ప్రగతికి రాచబాట వేద్దాం!!!

**నామినేషన్ కార్యక్రమం** తేది 04-04-2009 ఉదయం 10-00 గం॥లకు
నెల్లూరు, వైఎంసిఏ గ్రౌండ్స్ నుంచి ఊరేగింపుగా బయలుదేరి
11 గం॥లకు నామినేషన్ దాఖలు చేస్తారు. పై కార్యక్రమంలో బి.జె.పి పార్టీ నాయకులు, కార్యకర్తలు,
అభిమానులు పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.



నెల్లూరు రూరల్
బి.జె.పి అభిమానులు, కార్యకర్తలు




Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.